
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 6 డిసెంబర్ 2022

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరంలో డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ధర్నా నిర్వహించారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్ వద్దు, ఐడిలీలు చేయాలి, ప్రమోషన్ పొందిన వారికి స్థానాలు కేటా యించాలి, అర్హతలేని ఎస్‌జిటిలను సబ్జెక్టు టీచర్లుగా వేయరాదని నినదించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో నాయకులు టి.దుర్గాప్రసాద్, జె.సత్యనారాయణ, కె.రాము, ఆర్.నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

వ్యాపార సంస్థలుగా ప్రభుత్వ స్థలాలు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - మండపేట

ప్రభుత్వ స్థలాలను కొందరు ప్రయివేట్ వ్యక్తులు వ్యాపార సంస్థలుగా మార్చుకొని కాసులు దండుకుంటున్నారు. స్థానికులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారు. మండలంలోని జెడ్.మేడపాడు కాలువగట్టు, ఆర్అండ్‌బి రోడ్డుకు ఆక్రమించుకొని కొందరు ప్రయివేట్ వ్యక్తులు అనేక సంస్థలు నెలకొల్పారు. అయినప్పటికీ అటు పంచాయతీ, ఇటు ఇరిగేషన్, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల అధికారులు గాని పట్టనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కాలువగట్టు, ఆర్ అండ్ బి రోడ్డులో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీని వల్ల ప్రయాణాలకు నానా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వెళ్లే ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో నెలకొల్పిన వ్యాపార సంస్థలతో అనేకసార్లు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాలువ గట్టుపై పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల నుంచి ముక్కు పిండిమరీ డబ్బులు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడమే కాకుండా కాకుండా చెత్తాచెదారాలతో నీటి కాలుష్యానికి పాల్పడుతున్నారు. సైకిల్ స్టాండ్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారు. వాహనదారుల నుంచి అధిక మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్నారు. పక్కా నిర్మాణాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.



మేడపాడు కాలువ గట్టుపై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు

ఆహార పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి

ప్రజాశక్తి - అమలాపురం

ఆహార భద్రత చట్టం -2013 ప్రకారం నిరుపేదలందరికీ ఆహార పంపిణీకి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సి.హెచ్.విజయ ప్రతాపరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లాలోని పి.గన్నవరం, కొత్తపేట, అంబాజీపేట, అమలాపురం మండలాల్లో పర్యటించారు. అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించారు. సెంటర్లలో గర్భిణులు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన అమలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ప్రజా పంపిణీ వ్యవస్థలో మండల స్థాయి నిత్యావసర సరుకుల నిల్వలను గిడ్డంగులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణుల పోషణ నిమిత్తం అంగన్‌వాడీల ద్వారా అవసరమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. పౌష్టికాహార లోపాలను, రక్తహీనతలు పూర్తిగా అరికడుతూ ఆరోగ్యకర సమాజస్థాపన దిశగా ముందడుగు వేయాలని అంగన్‌వాడీలకు సూచించారు. కొత్తపేట మండలంలో మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల వాహనాలలో నిత్యావసరాల పంపిణీ, బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించా మన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దాలన్నారు. అందులో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా మేనేజర్ తులసి, ఎంఇఒ సూర్యప్రకాష్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బండారులంకలో పాఠశాల రికార్డులు తనిఖీ చేస్తున్న చైర్మన్

రాజోలు రేసులో మోకా

ప్రజాశక్తి -రాజోలు


రాజోలు నియోజకవర్గ స్థానం నుంచి టిడిపి టిక్కెట్‌ను రాజోలుకు చెందిన మోకా పార్వతీ ఆశిస్తున్నారు. తనకు టిక్కెట్ ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని అమె కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌లకు రాజోలు స్థానంలో పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. పార్టీలో ఆమె రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. 2013 సర్పంచ్ ఎన్నికల్లో 3 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 2020 స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్‌పిటిసిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. అనంతరం 2014లో రాజోలు అసెంబ్లీ స్థానం నుంచి గొల్లపల్లి సూర్యారావు గెలిచారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కొత్త మహిళ అభ్యర్థిని బరిలో దింపాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తనకు రాజోలు నుంచి అవకాశం కల్పించాలని పార్వతీ కోరారు.

నియోజకవర్గ నేతలతో సమాలోచనలు

ఒకవైపు టిక్కెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరుతూనే నియోజకవర్గ నేతలతో సమాలోచనలు చేస్తున్నారు పార్వతి. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన మోకా ఈ వర్గం ముఖ్య నేతలతో కూడా టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తన సామాజిక వర్గానికి చెందిన పార్టీలోని ముఖ్యులతో ఇప్పటికే రెండు సార్లు చర్చలు జరిపినట్లు సమాచారం. టిక్కెట్ విషయంలో తన పేరు అధిష్ఠానానికి సూచించాలని రాజోలు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలను కోరినట్లు చెప్తున్నారు. పార్టీ సీనియర్ నేతలతో కూడా అమె సమాలోచనలు చేస్తున్నారు. ఇటీవల ఓ నేతను కూడా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. ఎస్‌సి సమాజిక వర్గానికి చెందిన పార్వతికి దళితుల నుంచి ఏ మేరకు మద్దతు ఉంటుందన్న అంచనాల్లో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. ఎస్‌సి కార్డ్ పార్టీకి కలిసి వస్తుందా లేదా అనే చర్చ కూడా సాగుతోంది.

ఐదుసార్లు టిడిపి విజయం

రాజోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి 9 సార్లు పోటిచేసి 5 సార్లు విజయం సాధించింది. దచీశీఅవగపలు మార్లు వివిధ సామాజిక వర్గాల అభ్యర్థులతో ప్రయోగాలు చేసి విఫలమైంది. ఒక ప్రధాన సామాజిక వర్గాల అభ్యర్థులు మాత్రమే నాలుగు సార్లు గెలుపొందారు. ఈ క్రమంలో వైద్య సేవలు అందిస్తున్న కుటుంబం నుంచి అభ్యర్థిత్వంపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి. కొత్త అభ్యర్థికి టికెట్ ఇస్తే రానున్న ఎన్నికల్లో టిడిపికి మంచి రోజులు ఉంటాయనే చర్చ కూడా ఇక్కడ ప్రజల్లో వినిపిస్తుంది.



టిడిపి టిక్కెట్ కోసం యత్నాలు

రాష్ట్ర నాయకులను కలిసిన పార్వతి

స్థానిక నేతలతో సమాలోచనలు

బిసిలకు జగన్ చేసింది శూన్యం : చెల్లుబోయిన

ప్రజాశక్తి -రాజోలు

వైసిపి అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లల్లో బిసిలకు సిఎం జగన్ చేసిందని శూన్యమని టిడిపి బిసి సెల్ విజయవాడ, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల కో-ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజోలులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల సభకు పేరు పెట్టడానికి టిడిపి నినాదమైన జయహో బిసినే దిక్కయ్యిందన్నారు. బిసిల రిజర్వేషన్లు ఎత్తేసి 16,800 మందికి రాజ్యాధికారం దూరం చేయడం, బిసిల సబ్‌ప్లాన్ నిధులు దిగమింగడం బిసిలకు న్యాయం చేయడమా? అని ప్రశ్నించారు. బిసిలపై కక్ష ఉండబట్టే చంద్రబాబు అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారన్నారు. జగన్ అధికారంలోకొచ్చాక 26 మంది బిసి నేతల్ని దారుణంగా హత్య చేశారన్నారు. 650 మందిపై దాడులు జరిగాయని, 2,500 మందిపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. మూడు రోజులు పాటు జరిగే 'జగన్ పాలనలో ఇదేం ఖర్మ మన బిసిలకు' కార్యక్రమాన్ని విజయవంతం చేసి బిసిల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బిసిల పదవులు, నిధులు దోచేసి రిజర్వేషన్లలో కోత విధించిన జగన్‌కు బిసిల పేరు ఎత్తే అర్హతే లేదన్నారు.

సమస్యలపై ఎంపీకి ఆక్వా రైతుల వినతి

ప్రజాశక్తి - అమలాపురం

ఆక్వా ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో అక్వా రైతులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై ఎంపీ చింతా అనురాధకు సోమవారం వినతి పత్రం అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు పులిదిండి రత్నరాజు, ఉపాధ్యక్షులు మోర్త వెంకటేశ్వరావు, సెక్రటరీ గణపతిరావు, ట్రెజరర్ అప్పసాని శ్రీహరి మాట్లాడారు. ఇటీవల కాలంలో విదేశాలకు ఆక్వా ఎగుమతులు నిలిచిపోయాయన్నారు. ముఖ్యంగా అమెరికాకు ఎగుమతులు ఆగిపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రంగంపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి విదేశాలకు ఎగుమతులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమెరికాకు ఏటా 3 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయన్నారు. కోడిగుడ్ల పరిశ్రమకు నెక్ వంటి సంస్థను స్థాపించి ప్రమోట్ చేసిన విధంగా ఆక్వా రంగానికి చెందిన అప్సడా ఎంపేడ వంటి సంస్థల ద్వారా వినియోగం పెంచేలా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ ఉద్దేశంతోనే ఎంపి అనురాధ, మంత్రి పినిపే విశ్వరూప్, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్నామని తెలిపారు.

మెస్ ఛార్జీలు పెంచాలని ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలంటూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఖాళీ కంచాలతో నిరసన తెలిపారు. పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ఆధ్వర్యంలో మద్దాల వారి పేట హాస్టల్ వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడారు. హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కొరవడిందన్నారు. వారిపట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. రోజుకు రూ.55తో మూడుపూటలా విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా వసుందని ప్రశ్నించారు. 2018నుంచి ఇప్పటి వరకూ మెస్ ఛార్జీలను పెంచలేదన్నారు. వెంటనే ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోరుతూ డిసెంబర్ 9న విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.రమేష్, కార్యదర్శి ఎస్.బాబ్జి, ఎం.రమణ, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మోడీకి ఓటమి భయం : కామన

ప్రజాశక్తి - మండపేట

ప్రధాని మోడీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఓ సాధరణ కార్యకర్తలా ఇంటింటికీ తిరుగుతున్నారని ఎఐసిసి సభ్యులు కామన ప్రభాకరరావు విమర్శించారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల ప్రధానిగా కొనసాగిన మన్మోహన్ సింగ్ ఎంతో హుందాగా ప్రవర్తించారని, తన స్థాయిని ఏనాడు దిగజార్చుకోలేదని పేర్కొన్నారు. ఒకవేళ మంత్రులు వగైరా నాయకులెవరైనా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా ప్రధాని మాత్రం తన హుందాతనాన్ని కోల్పోకూడదన్నారు. గుజరాత్‌లో బిజెపి ఓడిపోవడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. పిసిసి అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజును నియమించడం హర్షణీయమన్నారు. ఈ నెల 9న విజయవాడలో జరిగే గిడుగు ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. టిడిపి ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఇళ్ల స్థలాల మెరక పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రభుత్వ పథకాల వైఫల్యాలను ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామరావు, వైట్ల రవి ప్రసాద్, చిలువూరి సతీష్ రాజు, కాసా సాగర్, కుసుమే సురేష్, తదితరుకు పాల్గొన్నారు. **అల్లవరం** మండలం తాడికోన, గుడాల గ్రామాల్లో మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆనందరావు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వంలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు, వేగిరాజు వెంకటరాజు, గోసంగి స్టాలిన్, పోలిశెట్టి భాస్కరరావు, పాల్గొన్నారు. అనంతరం బిసి నాయకులు నిరసన తెలిపి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు.

సంక్షేమ బోర్డును యథావిధిగా కొనసాగించాలి

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యథావిధిగా కొనసాగించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. చల్లపల్లిలో సోమవారం సిఐటియు నాయకులు విప్పర్తి రామమోహన్‌రావుతో కలిసి ఆయన కార్మికులతో మాట్లాడారు. కరోనా సమయం నుంచి ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు, ప్లంబర్‌కు సరిగా పని ఉండట్లేదన్నారు. ఇటువంటి కార్మికులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కుంపట్ల సూర్యనారాయణ, ఆకుల మాచర వీరబాబు, ఉపాధ్యక్షులుగా ఎలిపే శ్రీనివాసరావు, కందికట్ల నరేష్, సహాయ కార్యదర్శులుగా పెదపాటి సురేష్‌కుమార్, ముత్యాల వీరవెంకట శ్రీనివాసరావు, కోశాధికారిగా పోలిశెట్టి మధు మరో ఐదుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా దంగేటి నాగభూషణం,యూనియన్ సలహాదారుడుగా జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్‌ను సిఐటియు అనుబంధం చేసేందుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో కమిడి శ్రీనివాసరావు,శ్రీనాద్,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీతో సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్‌తదితరులు

దంగేరులో రీసర్వేను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని దంగేరు గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్, తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్, విఆర్‌ఒలు ఉన్నారు.

నాగిరెడ్డిని కలిసిన జిన్నూరి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యునిగా నియమితులైన నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు సోమవారం గుంటూరులో అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, సభ్యుడు జిన్నూరి బాబి, యూనివర్సిటీ విసి తోలేటి జానకిరామ్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే అక్కడే జరిగిన ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆధునిక సాంకేతిక వ్యవసాయ అగ్రిటెక్ ఎగ్జిబిషన్‌లో వెంకటేశ్వరరావు పాల్గొని స్టాల్స్‌ను తిలకించారు.

వృథా జలాలతో 500 ఎకరాల్లో సాగు

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రతి ఏటా గుమ్మిలేరులో మీడియం డ్రెయిన్ నుంచి పోతున్న వృథా జలాలతో 500 ఎకరాలను రైతులు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానిక సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. గుమ్మిలేరు రైతులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రైతులు మాట్లాడుతూ తమ ఊరి జైన్ దేవాలయం పక్కనే ఉన్న మీడియం డ్రెయిన్ నుంచి జలాలు వృథా అవుతున్నాయన్నారు. వీటికి అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి సాగుకు ఉపయోగిస్తున్నామని చెప్పారు. సర్పంచ్ రాంబాబు ఆలోచనతో శివారు భూములకు ఇలా నీటిని అందిస్తున్నామని తెలిపారు. ఏటా నర్సిపూడి మీడియం డ్రెయిన్‌కు ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేసి నీటిని పంట పొలాలకి మళ్ళిస్తున్నామని తెలిపారు.



వృథా జలాలను మళ్లిస్తున్న రైతులు

స్పందనకు 82 అర్జీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో 82 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జెసి ధ్యానచంద్ర, ఆర్‌డిఒ సింధు పాల్గొని అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు వెళ్లే విధంగా జిల్లాల పునర్వి విభజన జరిగిందన్నారు. అందులో భాగంగా కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని డివిజన్ కేంద్రాల్లో నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పాల్గొని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంటిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఇ.కృష్ణారెడ్డి, పీడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమలాపురంలో... కలెక్టరేట్‌లో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు ఆధ్వర్యంలో స్పందన నిర్వహించారు. 160 అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖలకు పంపించారు. సకాలంలో అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సంధిపూడికి చెందిన పారిశ్రామిక వేత్త అడపా భాస్కర రామ్మూర్తి తన 71వ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సంధిపూడిలోని స్థానిక రామాలయం వద్ద నున్న ఆయన నివాసంలో పరిసర గ్రామాలకు చెందిన 356 మందికి సుమారు రూ.50 వేల విలువైన దుప్పట్లు, చీరలు, దోవతులు అందించారు. ఈ సందర్భంగా భాస్కర రామ్మూర్తిని గ్రామస్తులు పూలమాలలు, జ్ఞాపికతో సత్కరించారు.

నేడు ఏడిదలో రక్తదాన శిబిరం

మండపేట : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని ఏడిద గ్రామంలో జై భీమ్ యూత్, సహాయ హెల్పింగ్ హ్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు యడ్ల సత్య కుమార్ తెలిపారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటం కోసం దాతలు రక్తదానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కుల ధ్రువీకరణ పత్రాల కోసం ధర్నా

రామచంద్రపురం : శిరోముండనం బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంటపల్లి భీమశంకర మాట్లాడారు. శిరోముండనం కేసులో బాధితులకు ఇప్పటివరకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదన్నారు. గత కలెక్టర్ మురళీధర్‌రెడ్డి బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆదేశించినా నేటికీ అతీగతీ లేదన్నారు. ఈ మేరకు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితుడైన తోట త్రిమూర్తులు అదే గ్రామానికి చెందిన కనికెళ్ల ఏడుకొండలు, కాల కురస జీవారత్నంలతో హైకోర్టులో తప్పుడు రిట్ పిటిషన్ వేశారని దానితో కేసులో తీవ్ర జాప్యం జరిగిందన్నారు వెంటనే బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య పోరాటవేదిక నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఆర్.నాగేశ్వరరావు, జి.శ్రీనివాస్, వి.రామకృష్ణ, చిట్టిబాబు, ఎ.కృష్ణ, నల్లయ్య పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

అయినవిల్లి : మానసిక సమతుల్యతకు క్రీడలు దోహదం చేస్తాయని అయినవిల్లి ఎస్.ఐ.నాగేశ్వరరావు అన్నారు. ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డిసిపి మోకా సత్తిబాబు స్ఫూర్తితో నిర్వహించిన స్టాలిన్ మెమోరియల్ షటిల్ టోర్నీ ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవాన్ని గోసంగి బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. క్రీడలను ప్రోత్సాహిస్తున్న పరమట నానిని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బడుగు భాస్కరజోగేష్, జడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, ఎస్‌సి వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు బత్తుల నకులరాజు, సర్పంచ్ కాశి వీరవెంకటసత్యనారాయణ, జనసేన నాయకుడు మద్దా చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అంటే... అలవిగాని అప్పులు.. అడిగితే దాడులు, అందినకాడికి దోచుకోవడం... అక్రమ కేసులు.. అర్ధరాత్రి అరెస్టులు... ఇవేగా..

బిసిలకు అన్యాయంపై టిడిపి నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి పాలనలో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందలూ టిడిపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు జరిగాయి. న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రాలు అందించారు.

మండపేటలో బిసి సాధికార నాయకులు కాశిన కాశీవిశ్వనాథం ఆధ్వర్యంలో తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ 10 శాతం తగ్గించడం తగదన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిధులను బిసిలు ఉండే ప్రాంతంలోనే ఖర్చు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట బండి గోవిందు, పసలపూడి శ్రీనివాస్, నెల్లిపూడి సత్యనారాయణ ఉన్నారు. **ఉప్పలగుప్తంలో** టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. టిడిపి మండల కార్యదర్శి కొల్లు శ్యాంసుందర్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు లంకే భీమరాజు, మండల బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెంలో** బిసిలకు అన్యాయం జరుగుతుందంటూ టిడిపి మండల అధ్యక్షుడు, బిసి నేత గుత్తుల పట్టాభిరామారావు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కేత శ్రీనివాసరావు, కాసా విజయసాగర్, చప్పిడి వరప్రసాద్, వాసంశెట్టి రామకృష్ణ, సీనియర్ నాయకులు చిటికెన సత్యనారాయణ, కొప్పిశెట్టి ప్రసాద్,కోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **మామిడికుదురులో** వైసిపి పాలనలో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. బిసి సాదికార సభ్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వమించారు. డిటి శరణ్యకి వినతిపత్రం అందించారు. జడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు, ఆర్.వెంకట రామరాజు, మాజీ జడ్‌పిటిసి మద్దాల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురులో వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు



మండపేటలో వినతిపత్రం ఇస్తున్న కాశీవిశ్వనాథం తదితరులు

భీమేశ్వరాలయానికి రూ.39.63 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర ఆలయాలనికి కార్తీక మాసంలో రూ.39.63 లక్షల ఆదాయం సమకూరిందని ఇఒ పి.తారకేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆలయంలో 50 రోజులకు సంబంధించిన హుండీల ఆదాయాన్ని లెక్కించారు. రూ.39,63,951 ఆదాయం వచ్చిందన్నారు. పర్యవేక్షకులు రాధా సింగం, మందపల్లి మందేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్ వి.వీర్రాజుచౌదరి, చింతలూరు నూకాంబిక దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.శ్రీనివాసరావు, గ్రూప్ టెంపుల్స్ ఓదురు కార్యనిర్వహణ అధికారి వాసంశెట్టి శ్యామ్ ఆధ్వర్యంలో ఈ లెక్కింపు జరిగిందన్నారు.



నూతన అధ్యక్ష కార్యదర్శులతో కమిటీసభ్యులు

సిఐటియు యు.కొత్తపల్లి మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

సిఐటియు మండల మహాసభ కామ్రేడ్ సాకా రత్నం ప్రాంగణంలో సాంబ శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు కాకినాడ జిల్లా సీఐటీయూ కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ హాజరయ్యారు.తొలుత ఈ మధ్యకాలంలో మరణించిన ప్రజాతంత్ర నాయకులకు సంతాప తీర్మానాన్ని కామ్రేడ్ కెవివి సత్యనారాయణ ప్రవేశపెట్టారు. అనంతరం సిఐటియు కార్యదర్శి కె నాగేశ్వరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. నివేదికను మహాసభ అమోదించారు. అనంతరం అధ్యక్షులు చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, స్కీం వర్కర్స్‌కి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, రైతులకి పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని తీర్మానలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కె నాగేశ్వరావు, కెవివి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా సిహెచ్ సాంబ శివకుమార్, డి.పద్మ మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

భీమేశ్వరుని ఆదాయం రూ. 24.54 లక్షలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట భీమేశ్వరాలయ కార్తీక మాస ఆదాయం రూ. 24,54,050 లు వచ్చిందని ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఆలయంలో కార్తీకమాస హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 2021 సంవత్సరం కార్తీకమాసంలో స్వామివారి హుండీల ఆదాయంగా రూ. 13,94,750లు రాగా ఈ ఏడాది రూ. 24,54,050లు వచ్చినట్టు చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కార్తీక్ మాసా హుండీల ఆదాయం రూ. 10,59,300 మేర పెరిగినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది సేవలు అందించారు.

జ్యోతుల రెడీమేడ్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

ద్వారంపూడి మున్సిపల్ కాంప్లెక్స్ పేరిట రూ.రెండు కోట్ల వ్యయంతో సుమారు 55 దుకాణాల సముదాయంతో నిర్మించిన జ్యోతుల రెడీమేడ్ మార్కెట్‌ను సోమవారం సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం శిరత్ కమిటీ భవనాన్ని సందర్శించిన ఎంఎల్ఎ ద్వారంపూడి అక్కడి ముస్లిం ప్రతినిధులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి కుమార్, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్నసాగర్, కమిషనర్ కే. రమేష్, ఎడిసి సిహెచ్ నాగ నరసింహా రావు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి అనంతలక్ష్మి, జ్యోతుల రెడీమేడ్ మార్కెట్ వర్తక సంఘ ప్రతినిధి ఎంకే మొయినుద్దీన్, కాకినాడ జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడు రహమతి ఖాన్, అధికారులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వైసిపి నుంచి బయటకు పంపేందుకు ప్రయత్నాలు

రౌతులపూడి ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- రౌతులపూడి

అధికార వైసీపీ నుంచి తనను బయటకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి అన్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం గోవింద్ ఆధ్వర్యంలో 2023- 24 అంచనాలకు సంబంధించిన బడ్జెట్ పై జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల పరిషత్ నిధులు మంజూరు. పనుల వివరాలు తెలియజేయాలని అడుగుతున్నా చెప్పడం లేదని తెలుసుకోవాలని ప్రయత్నం చేసిన అధికారులు వివరాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. మండల పరిషత్ మెజార్టీ సభ్యులు ఆమోదంతోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, తీర్మానాలు జరగాలని వైస్ ఎంపీపీ తిరుమల రాయలు సభా దృష్టికి తీసుకురాగా ఎంపిపిగా ఉన్న తను ఏం చేయాలని రాజ్యలక్ష్మి ఎదురు ప్రశ్నే వేశారు. దీంతో మిగిలిన 11మంది ఎంపిటిసి సభ్యులు మేమంతా అంగీకరిస్తేనే మీరు ఎంపిపి అయ్యారని ఎదురుదాడికి దిగారు. గిరిజన మహిళా అయినందున తనను చిన్నచూపు చూస్తున్నారని ఎంపిపి రాజలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైసిపికి చెందిన 11మంది ఎంపిటిసి సభ్యులు వాకౌట్ చేయడంతో సమావేశం వాయిదా వేసినట్లు ఎంపిడిఒ గోవిందు ప్రకటించారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ పరిధిలో జగనన్న ఇళ్ల కాలనీల లబ్ధిదారులందరూ వేగవంతంగా తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మెప్మా పీడీ పి. ప్రియం వద అన్నారు. సోమవారం స్థానిక మెప్మా కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన మెప్మా,హౌసింగ్,సచివాలయం ల సిబ్బంది, అధికారులు, లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ ఈ రాజు,ఏ ఈ లు, సచివాలయాల అధికారులు, మెప్మా సీఎం ఎం వెంకటలక్ష్మి, సిఒ లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మహిళలు లైంగిక వేధింపులపై అవగాహన తప్పనిసరిగా పెంపొందించు కోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగపార్వతి పిలుపునిచ్చారు. మండలం తాళ్లూరు ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు సహక రించాలన్నారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి పీజీ వరకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తూ ఎంత గానో తోడ్పడుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

ఇటీవల కూలి పని నిమిత్తం దివాన్ చెరువు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన వెలిది సూరిబాబు కుటుంబ సభ్యులను సోమవారం జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, సర్వసిద్ధి లక్ష్మణరావు, తెలగ రెడ్డి భద్ర రావు ఉన్నారు.

వికలాంగులకు పరికరాల పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

కాజులరు భవిత కేంద్రలో ఎంఇఒ కెవివి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన దివ్యాంగులదినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన సిపి చైర్లు వీల్ చైర్లు మూడు చక్రాల సైకిళ్లను జడ్‌పిటిసి వనుము వెంకట సుబ్బారావు, ఎంపిపి మాత భారతి మురళి ఎంపిడిఒ ఇందిరా పంపిణీ చేశారు.

సిహెచ్‌సిలో ఎక్స్‌రే విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు సిహెచ్‌సిలో ఏర్పాటుచేసిన ఎక్స్ రే విభాగాన్ని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, వైకాపా మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పి. మల్లవరం పెద్దపేటలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి ఎంపీపీ రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, వైస్ ఎంపీపీ దూలిపూడి నాగేంద్ర ప్రసాద్, కుడుపూడి శివన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఎంపీటీసీ దున్న రాంబాబు, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఆడిట్ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆడిట్ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆడిట్ అభ్యంతరాలపై వివిధ విభాగాల సూపరింటెం డెంట్లు, అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. 2020-21 నాటికి దాదాపు 2,500 ఆడిట్ అభ్యంతరాలు ఉన్నాయని, అప్పట్లో రూ. 79 కోట్లకు సంబంధించి సుమారు 200కు పైగా ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించగలిగామన్నారు. త్వరలో దీనిపై ఆర్‌డిడి నుండి షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున పెండింగ్‌లో ఉన్న అభ్యంతరాలపై సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 170-180 అభ్యంతరాలకు సమాధానాలు కూడా ఇచ్చామని, రానున్న రోజుల్లో సుమారు 200 నుంచి 300 అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం-2005 ద్వారా వచ్చిన దరఖాస్తులపై అదనపు కమిషనర్ నాగనరసింహారావు సోమవారం సాయంత్రం సమీక్షించారు. కిందిస్థాయిలో ఇచ్చిన సమాధానంపై దరఖాస్తు దారుడు సంతృప్తి చెందకపోతే ఫస్ట్ అప్లేట్ అథారిటీగా ఉన్న తన దృష్టికి వస్తుందని, అప్పటికీ సంతృప్తి చెందకపోతే ఇన్ఫర్మేషన్ కమిషనర్‌కు వెళుతుందన్నారు. ఈ స్థితిలో ఆర్‌టీఐలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో సమాధానం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎడిసి కోరారు. ఆయా దరఖాస్తులను సంబంధిత పీఐవోల ద్వారా 35 రోజుల వ్యవధిలో సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఇందుకు సంబంధించి మేనేజర్ కర్రి సత్యనారాయణ జనరల్ పీఐవోగా పర్యవేక్షిస్తారన్నారు.

రాష్ట్రస్థాయి బాలికల హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో సీఎం కప్ 37వ రాష్ట్ర హ్యాండ్ బాల్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు, ఎంపీ వంగా గీత, రాష్ట్ర క్రీడల కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎంపీ గీత, క్రీడా పతాకాన్ని హౌసింగ్ చైర్మన్ దొరబాబు ఆవిష్కరించారు. క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి క్రీడావందనం చేశారు. అనంతరం రెండు రోజుల పాటు జరిగే హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడల్లో 15 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి రోజు సాయంత్రానికి ఫస్ట్ మొదటి రౌండ్లో నంద్యాల, విశాఖ జట్లు విజయం సాధించాయి. నంద్యాల జట్టు బాపట్ల జట్టు పైన, విశాఖ జట్టు ప్రకాశం జట్టు పైన ఆధిఖ్యత సాధించి ముందంజలో ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా నిర్వహణా కార్యదర్శి పి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు ఇమిడి సెట్టి నాగేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, టెక్నికల్ ఇన్చార్జి ఏ చంద్రరావు, సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ సునీత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, కౌన్సిలర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎ.పి.సిఎం.ప్రైజ్ మనీ టోర్నమెంట్ 2022 లో భాగంగాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జరిగిన జిల్లా స్థాయి పోటీలను జాయింట్ కలెక్టర్ ఇలాక్కియ ప్రారంభించారు. నియోజకవర్గాలలో ఎంపికైన మొత్తం 375 మంది క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేసి జెసి ఇలాక్కియాకు గౌర వందనం సమర్పించారు.. జిల్లా నలు మూలల నుంచి క్రికెట్ పురుషులు, మహిళా విభాగాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో డి.ఎస్.సునీత, ముఖ్య కార్య నిర్వహణాధికారి, కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాస్ ఎల్.జార్జి, వివిధ అసోసియేషన్ల నుంచి వై.బంగారు రాజు, వి.రవిరాజు, నూక రాజు, వ్యాయామ ఉపాధ్యాయుల, క్రీడా శిక్షకులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

ప్రజాశక్తి - గండేపల్లి



సాయి ఆస్పత్రి 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి గీత, ఎంఎల్ఎ చంటిబాబు

నిరుపేద, సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందు బాటులో ఉంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట శివారు సాయి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో నవజాత శిశువులకు వైద్య సేవలను ఎంపి గీత, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూలు సోమవారం ప్రారంభించారు. అనంతరం జడ్.రాగం పేట శివారు సిహెచ్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. సాయి ఆస్పత్రి అధినేత డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువులు బరువు తక్కువ పుట్టడం, నెలలు నిండకుండా పుట్టడం ఇతర ఇతర సమస్యలతో పుట్టిన నవజాత శిశువులకు లిఎన్ ఐసియు, పిఐసియు లెవెల్ వన్, లెవల్ టు సేవలను ప్రారంభిం చామన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పిల్లల విభాగాలకు సంబంధించిన వైద్య గదులను, సాయి ఆస్పత్రి 2023వ సంవత్సరం క్యాలెండర్‌ను ఎంపీ గీత ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయి ఆసుపత్రి డైరెక్టర్ ఎర్రబాబు, మేనేజర్ సందీప్, కందుల చిట్టిబాబు, బండారు రాజా, బాబు, ప్రసాద్, తెదేపా నాయకులు మారిశెట్టి భద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్స్ కట్టలేదని కొట్టారు...

- కలెక్టరేటుకు వచ్చిన బాధితుడు

- పెచ్చుమీరుతున్న ప్రవేట్ ఫైనాన్స్ యజమాన్యాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ట్రెజరీ కాలనీకి చెందిన గిడుదురు విశ్వనాథం బైక్ ఫైనాన్స్ కట్టలేదని కాకినాడకు చెందిన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు కొట్టారని న్యాయం చేయాలంటూ, సోమవారం కాకినాడ కలెక్టరేట్ కి వచ్చారు. గిడుదురు విశ్వనాథం కాకినాడలో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ వద్ద తన ద్విచక్ర వాహనానికి ఫైనాన్స్ చేయించుకున్నాడు. ఒక వాయిదా కట్టకపోవడంతో ఫైనాన్స్ యాజమాన్యం నవంబర్ 8న బాధితుడుపై దాడి చేసి వాహనాన్ని తీసుకు వెళ్లిపోయారు. అయితే బాధితుడు ప్రతి నెలా సక్రమంగా సొమ్ములు చెల్లిస్తున్నా, ఒక నెల ఆలస్యం అవ్వడంతో ఇంటికి వచ్చి ఇష్టం వచ్చినట్లు కొట్టి వానని తీసుకువెళ్లిపోయారని బాధితుడు విశ్వనాథం ఆవేదన వ్యక్తం చేశాడు.కాకినాడ టూ టౌన్ లో ఫిర్యాదు చేసినా, ఎస్పీ స్పందనలో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకూ ఎటువంటి న్యాయము జరగలేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్దామని కలెక్టరేట్‌కి వచ్చానని, స్పందన పెదపూడిలో జరగడంతో వచ్చే సోమవారం కలెక్టర్‌కు తమ సమస్యను తెలిపి, న్యాయం కోరతానని బాధితుడు అంటున్నాడు.

సుంకరపాలెంలో శంకర్ రెసిడెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు



ఎంపీ బోస్ , మల్లాడి కష్ణారావుకు జ్ఞాపికలు అందిస్తున్న శంకర్ రెసిడెన్సి నిర్వాహకులు

సుంకరపాలెం సాయిబాబా గుడి ఎదురుగా నూతనంగా నిర్మించిన శంకర్ రెసిడెన్సీని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పుదుచ్చేరి రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. అధునాతన సదుపాయాలతో శంకర్ రెసిడెన్సీనీ నిర్మించినట్లు అధినేత పిల్లి శంకర్, వెంకట నరేంద్రలు తెలిపారు. శంకర్ రెసిడెన్సి వ్యవస్థాపకులు ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిల్లి సుభాష్ చంద్రబోస్, మల్లాడి కష్ణారావు లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, యానం ఎంఎల్ఎ గొల్లపల్లి అశోక్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, గుత్తుల సాయి, ఎంపిపి రాయుడు సునీత, వైకాపా రాష్ట్ర నాయకులు కుడుపూడి శివన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్, పిల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారికి శంకర్ జ్ఞాపికలను అందజేశారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంకు చెందిన కోట సువర్ణ రాజు క్యాటరింగ్ పనిమీద కొవ్వూరు వెళుతుండగా దొమ్మేరులో రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలు కావడంతో కాకినాడ జిజిహెచ్ కు తరలించగా చికిత్స తీసుకుంటున్న తరుణంలో శనివారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచాడు. రాజు భౌతిక కాయం సోమవారం సాయంత్రం గ్రామానికి చేరుకుంది ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు రాంబాబు అమ్మాజీ దంపతులు బోరున విలపిస్తున్నారు. అందరితో కలిసి సరదాగా ఉండే రాజు మృతి చెందడంతో స్నేహితుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాజు భౌతిక కాయాన్ని గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం పటవల వద్ద జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు కోరంగి పోలీసులు తెలిపారు. అమలాపురం నుంచి కాకినాడ వెళుతున్న ఐషర్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న తూరను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. వ్యాన్ ముందుభాగం ఇరుక్కుపోయింది. వ్యాన్ డ్రైవర్ శీలం సాయిబాబు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయి కాళ్లు విరిగిపోయాయి. శీలం సత్య నారాయణ, బొక్కా ప్రసాద్‌కు గాయాలయ్యాయి. వ్యాన్ ముందు భాగంలో ఇరుక్కున్న వారిని స్థానికులు సూరంపూడి శ్రీనివాస్, కోరంగి పోలీస్ సురేష్, స్థానికులు బయటకు లాగి క్షతగాత్రులను కాకినాడ జిజిహెచ్ కు తరలించారు.

ఎక్సైజ్ దాడులు : మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు మండలం పల్లిపాలెంలో తాళ్లరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె .వెంకట భవాని ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించి యానాం నుండి మద్యాన్ని తెచ్చి విక్రయిస్తున్న తమిరిశెట్టి రామారెడ్డిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 6 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, కాకినాడ ఎక్సైజ్ కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ భవాని తెలిపారు. ఈ దాడుల లో ఎస్ఐ ఎంవివిబి కుమార్, కానిస్టేబుల్ కె.వీర భద్రరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10 వేలు జరిమానా

ప్రజాశక్తి - కాజులూరు

కరప మండలం యండమూరుకి చెందిన మేడిశెట్టి సింహాచలం శుక్రవారం మద్యం సేవించి వాహనం నడుపుతుండడంతో అతనిని గొల్ల పాలెం ఎస్ఐ ఎస్.తులసీరామ్ అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కాకినాడ మూడవ ఏజె ఎఫ్‌సిఎం న్యాయమూర్తి భరద్వాజ రూ.పదివేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ఎస్.తులసీరామ్ తెలిపారు.

సీతారామాంజనేయ జయంత్యుత్సవం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక మిరపకాయలు వీధిలో సీతారామాంజనేయ స్వామి 59వ జయంతోత్సవం అర్చకులు మైలవరపు జోగా చార్యులు సోమవారం నిర్వహించారు. చిత్రాడ శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం కోలాటం నిర్వహించారు.

నేటి నుంచి పిపిసిపై శిక్షణ

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఎంపిడిఒ కార్యలయంలో మండల స్థాయి పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్(పిపిసి)పై మంగళవారం నుంచి ఈనెల 9వరకూ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మంగళవారం మండలంలోని కేదార్లంక, అద్దంకివారిలంక, కపిలేశ్వరపురం ,తాతపూడి, మాచర, కోరుమిల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు, ఫ్రంట్ లైన్ వర్కర్స్, లైన్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు ఈ శిక్షణకు హాజరుకావాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం గం 5:30 వరకు వరకు శిక్షణ ఉంటుందన్నారు. 8న. నేలటూరు, వల్లూరు, వడ్లమూరు, నిరసనమెట్ట, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, గ్రామాలకు, 9న వెదురుమూడి ,అంగర ,పడమర కండ్రిక, వాకతిప్ప, నాగుల చెరువు, టేకి గ్రామాలకు సంబంధించిన వారికి శిక్షణ ఉంటుందన్నారు.

విఆర్ఒపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం

సమనస విఆర్ఒ గణపతిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు. విఆర్ఒ ప్రజలు సమస్యలను పరిష్కరించట్లేదని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండట్లేదన్నారు. ఫోన్ చేస్తే తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఉన్నానంటూ చెబుతున్నారన్నారు. అక్కడికి వెళ్లి చూస్తూ ఆ కార్యాలయాల్లోనూ ఉండట్లేదన్నారు. అమలాపురం తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు లేదన్నారు. దీంతో స్పందనలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు

ప్రజాశక్తి - అంబాజీపేట(పి.గన్నవరం)

ప్రకృతి వ్యవసాయతో భూసారాన్ని రక్షించుకోవచ్చని వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. ఆర్.ఏనుగుపల్లిలో రుద్రరాజు వెంకటసూర్యనారాయణ పొలంలో సోమవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. భూసారం పెంచుకోవడం, పంట మార్పిడి విధానం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ జోషెఫ్, నాగవేణి, వీరబాబు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సభ జయప్రదానికి పిలుపు

ఉప్పలగుప్తం : అమలాపురంలో ఈ నెల 11న నిర్వహించే మాదిగ, ఉప కులాల సభను విజయవంతం చేయాలని మాదిగ పొలిటికల్ జెఎసి సమావేశం కోరింది. ఉప్పలగుప్తంలో సోమవారం పొలిటికల్ జెఎసి నాయకుడు తొత్తరమూడి నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. పొలిటికల్ జెఎసి చైర్మన్ బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ సభ విజయవంతానికి అందరకూ కృషి చేయాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరాములు, విద్యాసాగర్, వి.నరసింహమూర్తి, ఈతకోట కష్ణ తదితరులు పాల్గొన్నారు.

జెసిని కలిసిన విఆర్ఒ సంఘం నేతలు

పెరవలి : జాయింట్ కలెక్టర్‌గా ఎ.తేజ్ భరత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విఆర్ఒల సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, జిల్లా అధ్యక్షుడు కూచిమంచి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి సొంగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సర్వేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకరరావు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను నిలిపేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట(పి.గన్నవరం)

పి.గన్నవరం మండల పరిధిలోని నాగుల్లంక శివారు పెదకందాలపాలెం, మానేపల్లి శివారు శివాయిలంకలో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం సొసైటీ సభ్యులు, రైతులతో కలసి అక్రమ మట్టి తవ్వకాల ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నేతాజీ సిసిఎఫ్ పేరుతో బినామీలు కొంతమంది ఈ అక్రమ దందాకు లక్షలాది రూపాయలు ముడుపులు స్వీకరించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ కోరగా సరైన సమాధానం లేదన్నారు. మైనింగ్ అధికారులకు ఫోన్ చేస్తే ఎటువంటి అనుమతులు ఇవ్వలేదంటున్నారని, పంచాయతీ రాజ్ ఇచ్చినట్లుగా చెపుతున్నారన్నారు. .మట్టి అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసిపి కార్యకర్తకు వైసిపి నాయకుడు తిరుమలశెట్టి వాసు సోమవారం రూ.పది వేల ఆర్థిక సాయం అందజేశారు. జీవనోపాధి నిమిత్తం కడియం భాస్కర్ నగర్‌లో నివాసముంటున్న మురమండ గ్రామానికి చెందిన బిళ్లకుర్తి ముత్యాలరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. కుడి కాలు విరిగిపోవడంతో కుటుంబ పోషణ భారమై, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న కడియపులంక గ్రామానికి చెందిన యువ నర్సరీ రైతు, వాసు ముత్యాలరావును పరామర్శించి, నగదు సాయం అందించారు.

మేట్ ఎంపికపై విచారణ చేయాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నాగుల చెరువు గ్రామంలో ఉపాధి మేట్ ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి న్యాయం చేయాలంటూ సర్పంచ్ వాసంశెట్టి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు కుంచే ప్రసన్నకుమార్ సోమవారం స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

వ్యాపార రంగంలో అగ్రగామిగా నిలవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం అన్ని రంగాకూ కేంద్రంగా భాసిల్లుతోందని, ఎన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు వచ్చినా నగర ప్రజలు ఆదరిస్తారని వైసిపి పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం రాజమండ్రి మెరక వీధి కెవిఆర్ స్వామి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మహదేవ్ ఫ్యాన్సీ అండ్ కంగన్ హాల్ ప్రారంభోత్సంలో హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత, రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలిసి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపార నిర్వాహకులను అభినందించారు.

భూముల అమ్మకాలు నిలిపేయాలని ధర్నా

ప్రజాశక్తి-రావులపాలెం

మండలంలో కోమరాజులంక గ్రామ దేవత లంకాలమ్మ భూముల అమ్మకం ఆపాలంటూ గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ భూమిని అమ్మితే సహించేది లేదన్నారు. ఆలయం పేరున పాస్ బుక్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

గృహ సాయం పెంచాలని ధర్నా

రాజమహేంద్రవరం : నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీలో ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు రూ.1 లక్షా 80 నుంచి రూ.ఐదు లక్షలు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం లబ్ధిదారులు తీసుకువచ్చిన దరఖాస్తు ఫారాలను స్పందనలో అందజేశారు. ఆనపర్తి, సీతానగరం, రాజమహేంద్రవరం, సిటీ రూరల్ గోపాలపురం తదితర ప్రాంతాల్లో 650 దరఖాస్తులకు పైగా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఇళ్ల కట్టుకోలేక పునాదులకే పరిమితం అవుతున్నారని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చే సాయం ఏమాత్రం సరిపోవడలేదని ఆయన తెలిపారు. ఒకపక్క సిమెంటు, ఇసుక, ఇనుము నిర్మాణ సామగ్రి ధరలు ఆకాశం అంటుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వం రూ.5 లక్షల ఇంటి వ్యయానికి పెంచాలని మధు డిమాండ్ చేశారు.

ఏలూరు వెళ్లి పింఛను అందజేత

తాళ్లపూడి : తాళ్లపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు పెదపాటి సక్కుబాయి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు వైద్యం కోసం వెళ్లి కూతురి ఇంటిదగ్గర ఉంటోంది. డిసెంబర్ నెల పెన్షన్ అందుకోవాల్సిన ఆమె గ్రామంలో లేని విషయం తెలుసుకున్న తాళ్లపూడి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జి.గణేష్ ఏలూరు వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ సేవలను ఎంపిడిఒ ఎం.రాజశేఖర్, గ్రామ సర్పంచ్ నక్కా అనురాధ, కార్యదర్శి డి.శ్రీనివాస్, వైసిపి నాయకులు నక్కా చిట్టిబాబు ప్రశంసించారు.

350 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రామకృష్ణ మిషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ నిమిత్తం 11 మందిని వేమగిరి ఆసుపత్రికి తరలించారు. వైద్య శిబిరంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ టివి.సుబ్బారావు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, వెంకటరమణ, చంటిబాబు, నరసింహం, జగపతిరాజు, నరసింహారావు, ఈశ్వరుడు, రవీంద్రబాబు పాల్గొన్నారు.